## మొక్కలే మానవాళికి

# జీవనాధారం






**అయిండ్ల సంతోష్, కెరటం న్యూస్ ప్రతినిధి**

మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమనీ, మెక్కలను నాటడంతో పాటు వాటిని పరిరక్షించుకోవడం మనందరి కర్తవ్యంగా భావించాలని రామకృష్ణాపురం సెయింట్ థెరిస్సా హైస్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్ తెలిపారు. సోమవారం హైస్కూల్ ప్రాంగణంలో హరితహారంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బ్రదర్ స్టీఫెన్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల వాతావరణంలో సమతుల్యత ఏర్పడు తుందన్నారు. అందుకే మొక్కలు నాటడం మన బాధ్యతగా గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది స్కూలు ప్రాంగణంలో మొక్కలు నాటిన కార్యక్రమం కోలాహలంగా మారింది.